**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | శుక్రవారం 18 అక్టోబర్ 2024 | పేజీలు : 5 వేల : 2.00


## వాళ్లు వద్దు అంటే ఆపేస్తా
## సీఎం రేవంత్ సంచలన ప్రకటన




**మన వార్త** నగరం మధ్యలో నుంచి నది ప్రవహించే నగరం దేశంలోనే లేదు.. అలాంటి హైదరాబాద్ నగరం పాలకుల నిర్లక్ష్యంతో మురికి కూపంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తాము మూసీకి పునరుజ్జీవనం అందిస్తాం.. మూసీ విషయంలో చరిత్ర హీనులుగా మిగలకూడదని మంచి ప్రణాళికను రూపొందిస్తున్నామని తెలిపారు. నదీగర్భంలో నివసిస్తున్న వారిపై ఆరు నెలల నుంచి అధికారులు సర్వే చేశారు. 1600 ఇళ్లు నదీగర్భంలో ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో 33 మంది అధికారుల బృందం పనిచేసింది. మూసీ పరివాహక ప్రాంతం ప్రజలను ఆదుకోవడం ఎలా అనేదానిపై దృష్టి సారించాం. ప్రపంచంలో ఎక్కడ మేధావులు అవసరమైనా దేశం నుంచే ఎగుమతి చేస్తున్నాం.. కాంగ్రెస్ పార్టీ వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. దేశంలో సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీ కారణమని తెలిపారు. కంప్యూటర్తో ఉద్యోగాలు, ఆదాయాలు పెరిగాయి.. కాంగ్రెస్ విజన్తోనే ఇది సాధ్యమైందని అన్నారు. అప్పటి ప్రధాని పీవీ నరసింహా రావు సరళీకృత విధానాలతో ప్రపంచంలోని దేశాలు ఇక్కడ పెట్టుబడులు పెడుతున్నాయి.. నెహ్రూ, రాజీవ్, పీవీ.. ముగ్గురు ప్రధానుల వల్ల దేశం అభివృద్ధి బాటలో నడిచిందని చెప్పుకొచ్చారు. చినుకు పడితే చాలు హైదరాబాద్ నగరం మొత్తం చిత్తడిగా మారుతోంది. ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ అవుతోంది. వరదనీరు ఇళ్లలోకి వస్తోంది. ఈ కారణంగా ప్రజలు తరచూ ప్రభుత్వంపై మండిపడటం సాధారణంగా మారింది. అలాంటిపరిస్థితి హైదరాబాద్కు మళ్లీ రాకూడదనే తాము ప్రయత్నాలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇంతటి గొప్ప పనులు తాము చేస్తుంటే.. ప్రజల్లో అపోహలు సృష్టించి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ సర్వనాశనం అవుతున్నా రాజకీయాలే ముఖ్యమయ్యాయా? అని విపక్షాలను ప్రశ్నించారు. దీనిపై అందరూ(ప్రజలు) ఒప్పుకుంటేనే ముందుకు వెళ్తామని అన్నారు. తాను కెప్టెన్ లాంటోడ్ని అని.. ప్లేయర్స్ వద్దు అంటే ఆపేస్తా అని కీలక ప్రకటన చేశారు.

## చదువుకోవడం ఇష్టం లేక స్టూడెంట్ సూసైడ్




**మన వార్త** చదువుకోవడం ఇష్టం లేక ఓ స్టూడెంట్ ఆత్మహత్య చేసుకున్నాడు. హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని పీచరకు చెందిన కంకణాల యాదకుమార్ కోమల దంపతులు తమ చిన్న కొడుకు సూర్యకుమార్ (18) టెన్త్ పూర్తి కాగానే హనుమకొండలోని ఓకాలేజీలో చేర్పించారు. అక్కడ చదువుకోవడం ఇష్టం లేక ఇంటికి తిరిగి వచ్చాడు. తర్వాత స్టేషన్ఘన్పూర్, వేలేరు మండల కేంద్రంలోని గురుకులంలో చేర్పించినప్పటికీ అక్కడ కూడా ఉండలేక ఇంటికి వచ్చేశాడు. చివరకు ఐటీఐ చేస్తానని చెప్పడంతో రాంపూర్లోని ఓ కాలేజీలో చేర్పించారు. అక్కడ కూడా ఉండలేక ఇటీవల ఇంటికి తిరిగి వచ్చాడు. దీంతో తల్లి మందలించింది. మనస్తాపానికి గురైన సూర్యకుమార్ మంగళవారం ఉదయం పొలం దగ్గరికి వెళ్లి పురుగుల మందు తాగాడు. తర్వాత తల్లికి ఫోన్ చేసి చెప్పాడు. తల్లిదండ్రులు పొలం వద్దకు వెళ్లి చూడగా కిందపడిపోయి కనిపించాడు. వెంటనే 108కు కాల్ చేసి ఎంజీఎంకు తరలించారు. అక్కడ ట్రీట్మెంట్ తీసుకుంటూ సాయంత్రం చనిపోయాడు. సూర్యకుమార్ తండ్రి యాదకుమార్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు వేలేరు ఎస్సై సురేశ్ తెలిపారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## కేటీఆర్ తో సమావేశమైన గ్రూప్స్ పరీక్షల అభ్యర్థులు



**మన వార్త** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్తో గ్రూప్ -1 అభ్యర్థులు తెలంగాణ భవన్లో సమావేశమయ్యారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వారు కేటీఆర్ను అభ్యర్థించారు. గ్రూప్ 1 పరీక్షల నిర్వహణతో ఎదురయ్యే సమస్యలను, పరీక్షల వాయిదా అవసరాన్ని అభ్యర్థులు ఈ సందర్భంగా కేటీఆర్ కు వివరించారు. ఈ నెల 21 నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే హాల్ టికెట్ల జారీ కూడా మొదలైంది. అయితే గ్రూప్-1 మెయిన్స్ను రీ షెడ్యూల్ చేయాలని గత కొద్ది రోజుల నుంచి అభ్యర్థులు కోరుతున్నారు. రెండు రోజులుగా అభ్యర్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్నారు. ప్రిలిమ్స్ పరీక్షల్లో దొర్లిన తప్పులను, జీవో 29ని సవరించిన తర్వాతే మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. కేటీఆర్ తో భేటీ సందర్భంగా పలువురు అభ్యర్థులు మాట్లాడుతూ జీవో 29, జీవో 55పై ఎటూ తేల్చకుండా, ప్రిలిమ్స్ తప్పుడు ప్రశ్నల అంశాన్ని పరిష్కరించకుండా గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. తెలుగు అకాడమీ పుస్తకాలు ప్రామాణికమో? కాదో? చెప్పకుండా ప్రశ్నల్లో తప్పులు దొర్లకుండా పరీక్షలు నిర్వహిస్తామని హామీ ఇవ్వకుండా, తెలుగు అనువాదం సరిగ్గా ఇస్తారా? లేదా? చెప్పకుండా పరీక్షలు ఎలా నిర్వహిస్తారని నిలదీశారు. ఆయా అంశాలపై ఎలాంటి స్పష్టత ఇవ్వకుండానే గ్రూప్-2, 3 పరీక్షలు పెట్టలనుకోవడం కూడా నిరుద్యోగులను ముంచడమేనని మండిపడ్డారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షపై సుమారు 33 కేసులు దాఖలయ్యాయని, అవన్నీ పరిష్కారమైన తర్వాతే మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1 పరీక్షలు 2011లోనూ నిర్వహించి రద్దు చేశారని, 2016లో తిరిగి నిర్వహించారని గుర్తుచేశారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో
## పాల్గొన్న ప్రభుత్వ విప్



**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 17 ( మన వార్త ప్రతినిధి )** సిరిసిల్ల పట్టణంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలసి పాల్గొన్నారు.. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం స్వామివారి రథాన్ని లాగి రథోత్సవాన్ని ప్రారంభించారు.. విప్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఆ స్వామి వారి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకొన్నారు.

## దొంగల ముఠా అరెస్ట్



**-చాక చక్యంగా పట్టుకున్న పోలీసులు**

**కమలాపూర్ అక్టోబర్ 17(మనవార్త ప్రతినిధి)** కమలాపూర్ మండల కేంద్రంలో ఈ నెల జూలై 23వ తారీఖున రాత్రి సమయంలో కొత్త బస్టాండ్ సమీపంలో ఒక ఇంట్లో వృద్ధ మహిళ నుండి బంగారం దొంగలించారు మాటేటి రమేష్ అనే వ్యక్తి వృద్ధురాలు నివసిస్తున్న ఇంటి పక్కన గల కంగన్ హాల్ గద్దె పైనుండి లోపలికి దూకి వృద్ధ మహిళ మెడలో నుండి సుమారు 3 తులాల బంగారు పుస్తెలతాడును దొంగిలించడం జరిగింది. ఆ సమయంలో మొగిలిచర్ల ప్రశాంత్ బయట ఉండి ఎవరొస్తున్నారు అన్నది గమనించుకుంటూ అతనికి సహకరించాడు. ఆ తర్వాత ఆ బంగారాన్ని అమ్మి లబ్ధి పొందాలని చూసారు దొంగతనంలో సహకరించిన పల్లెపు లక్ష్మీనారాయణ మరియు వెనిశెట్టి పున్నం చందర్ లను మరియు రమేష్,ప్రశాంత్ లను పోలీసులు చాక చక్యంగా పట్టుకున్నారు ఉదయం10 గంటల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఆ సమయంలో గూడూర్ ఎక్స్ రోడ్డు వద్ద అనుమానస్పదంగా తిరుగుతుండడం గమనించి పట్టుకొని విచారించగ వారి వద్ద నుండి 29 గ్రాముల కరిగించిన బంగారపు ముద్ద మరియు 20వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకొని ఆ నలుగురిని రిమాండ్ కు తరలించడం జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ హరి కృష్ణ తెలిపారు.

## నాచారంలో అధికారులతో విస్తృతంగా
## పర్యటించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నాచారం ,అక్టోబర్17(మనవార్త)** నాచారం లో కోటి 80 లక్షల రూపాయల వ్యయంతో పటేల్ కుంట చెరువు వద్ద నిర్మించిన సివరేజ్ డైవర్షన్ పైప్లైన్ పనులు పూర్తి అయినను ఉపయోగంలోకి తీసుకురాకపోవడంతో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మరియు



నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణతో కలిసి పటేల్ కుంట చెరువును పర్యవేక్షించడం జరిగింది. తక్షణమే సివరేజ్ డైవర్షన్ పైప్ లైన్ ను వాడుకలోకి తేవాలని ఆదేశించడం జరిగింది. అలాగే చెరువు చుట్టూ బండు నిర్మించి వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. అనంతరం చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగించేందుకు ఎఫ్ టీ సి యంత్రాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం ఎరుకల బస్తీలో చెరువుకు ఆనుకొని నిర్మించుకున్న ఇండ్లలోని వారు హైడ్రా వల్ల మా ఇల్లులు ఏమైనా పోతాయేమోనని భయపడుతుండటంతో వారికి భరోసా ఇచ్చి వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసే బాధ్యత నాది అంటూ ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి,గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేకర్ ఇరిగేషన్ అధికారులు డీఈ నరేందర్, ఏఈఈ సుధీర్,స్థానిక బారాసా నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పెరగనున్న మద్యం ధరలు..?




**మన వార్త** మద్యం ధరల పెంపునకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. బీర్ల ఉత్పత్తి కేంద్రాలకు చెల్లించే ధరలను సర్కార్ రెండేళ్లకోసారి పెంచుతోంది. ఈసారి వివిధ రకాల బ్రాండ్లపై రూ. 20-150 వరకు పెంచాలని బ్రూవరీలు కోరాయి. ఈమేరకు త్వరలోనే ప్రభుత్వం ధరల పెంపుపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. మద్యం ఆదాయాన్ని ఎక్సైజ్ శాఖ అదనంగా మరో రూ. 5,318 కోట్లకు పెంచాలన్న ప్రభుత్వ ఆదేశాలూ ధరల పెంపునకు మరో కారణంగా తెలుస్తోంది.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు..




**–మార్కెట్ కార్యదర్శి మల్లేశం...**

**జమ్మికుంట, అక్టోబర్ 17( మన వార్త (ప్రతినిధి):** దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి మల్లేశం రైతులకు సూచించారు. జమ్మికుంట పరిధిలోని వైభవ్ కాటన్,వజ్రకల్ప కాటన్,లక్ష్మి కాటన్,నరసింహ కాటన్,సరిత కాటన్, రాజశ్రీ కాటన్,సీతారామ కాటన్ ఏడు జీన్నింగ్ మిల్లులను కరీంనగర్ జిల్లా కలెక్టర్ చే పత్తి కొనుగోలు కేంద్రాలుగా నోటిఫికేషన్ చేయబడినవని తెలిపారు. మరియు సాఫ్ట్ వెర్ ఇన్స్టాలేషన్ చేయబడినది. వ్యవసాయ మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో భారతీయ పత్తి సంస్థ, వరంగల్ – శాఖ వారి ద్వారా పత్తి కొనుగోళ్ల ఏర్పాట్లు పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. రైతులు పండించిన పత్తి ని సీసీఐ కి అమ్ముకునే ముందు మీ వెంట ఆధార్ కార్డు జిరాక్స్ ,పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ ,ఆధార్ తో అనుసంధానం చేసుకున్న బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ లను తప్పనిసరిగా తీసుకొని రావాలని సూచించారు.పత్తిని ఆరపెట్టుకొని తేమ శాతం 8 నుండి 12 వరకు వుండే విధంగా పత్తి ని తీసుకొని వచ్చి సీసీఐ వారికి అమ్ముకోగలరన్నారు. సీసీఐ మద్దతు ధర రూ 7,521 నుండి 7,220 వరకు వుందన్నారు. దళరులను నమ్మి రైతులు మోసపోకుండా మార్కెట్ కు వచ్చి మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎఫ్ డీ సీ ఛైర్మన్ ప్రతాప్ రెడ్డి ..



**–మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బి ఆర్ ఎస్ నాయకులు...**

**గజ్వేల్ అక్టోబర్ 17(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం నరసన్నపేట గ్రామంలో ఏంబరి బాల నరసయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు విషయం తెలుసుకున్న ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు,మండల బి ఆర్ ఎస్ నాయకులు తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, తాజా మాజీ వైస్ ఎంపీపీ మంద బాలారెడ్డి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి తాజా మాజీ ఎంపీటీసీ నరేందర్, ఆధ్వర్యంలో 35 000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు

## 68 వ ఎస్ జి ఎఫ్ జిల్లాస్థాయి వాలీబాల్ పోట



**గంభీరావుపేట మండలం ,అక్టోబర్ 17 మన వార్త ప్రతినిధి** అండర్ 14 వాలీబాల్ బాలుర విభాగంలో ద్వితీయ స్థానం సాధించడం జరిగింది. దీనిలో భాగంగా జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి విద్యార్థులు శశిధర్ నైన్త్ క్లాస్, సాత్విక్ నైన్త్ క్లాస్, రామ్ చరణ్ ఎయిత్ క్లాస్ఈ జిల్లా స్థాయి పోటీలు రాజన్న సిరిసిల్ల మినీ స్టేడియంలోని నిర్వహించడం జరిగింది. జిల్లా స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. అదేవిధంగా అండర్ 17 విభాగంలో పి సాయి చరణ్ టెన్త్ క్లాస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయికి సెలక్ట్ కావడం జరిగింది. దీనిలో భాగంగా గంభీరావుపేట మండలం జిఎఫ్ కన్వీనర్ బి భాను ( జడ్పిహెచ్ఎస్ కొత్తపల్లి ) ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా జిల్లా స్థాయి పోటీలకు వ్యాయామ ఉపాధ్యాయులు డి నరేష్, సంధ్యారాణి మేడం, భాను రేఖ మేడం, శాంత మేడం,, స్వప్న మేడం, మంజుల మేడం ఇట్టి పోటీలకు హాజరు కావడం జరిగింది.

## కేంద్రంలోని లింగన్నపేట ఆరోగ్య కేంద్రంలో ప్రముఖ మానసిక వైద్య నిపుణులు




**గంభీరావుపేట అక్టోబర్ 17 మన వార్త ప్రతినిధి**

డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ మాట్లాడుతూ మానసికంగా సమస్యలతో బాధపడుతున్న వారు టోల్ ఫ్రీ నెంబర్ 14416 కు ఫోన్ చేసి తమ తమ సమస్యలను తెలిపి దానికి సంబంధించిన పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగన్నపేట వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సి హెచ్ ఓ రమేష్ , సూపర్వైజర్లు, ఆశా వర్కర్లకు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించిన వైద్య బృందం..



**శంకరపట్నం,అక్టోబర్ 17 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం కేశవపట్నం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని గురువారం కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం సందర్శించారు. మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య బృందం పాఠశాల పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.వంటశాలలో భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థినిల ఆరోగ్యం పట్ల పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి,హోమియో వైద్యురాలు సంధ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్, వైద్య బృందం శ్రావణి,మహేశ్వరి, సూపర్వైజర్ అనిల్,సరోజినీ దేవి,హెల్త్ అసిస్టెంట్ సర్వోత్తమ్ రెడ్డి, ఏఎన్ఎం శ్రీవాణి ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోయ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు



**గంభీరావుపేట అక్టోబర్ 17 మన వార్త ప్రతినిధి** అధ్యక్షుడు మద్ల బాలయ్య, పెరుక పెంటయ్య, లక్ష్మణ్, కిష్టయ్య, నర్సింలు, శ్రీనివాస్, నవీన్, గుడ్ల రవి, దన్నపు నారాయణ, భాను, చంద్రం, లింగం, హనుమాన్లు, సుభాష్, మహిళలు రామవ్వ, మౌనిక, ఎల్లవ్వా చీకోటి లక్ష్మి, తో పాటు పలువురు వాల్మీకి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులు అందుకున్న వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్ అక్టోబర్ 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** ఆధ్యాత్మిక గురువు, పరమ పూజ డాక్టర్ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి ఆశీస్సులను గురువారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అందుకున్నారు. హైదరాబాద్ కు వచ్చిన స్వామీజీని రాజేందర్ రావు ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా సచ్చిదానంద స్వామి నుంచి ఆశీస్సులు స్వీకరించారు. అనంతరం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ దత్తుని కృపతో ప్రపంచవ్యాప్తంగా హిందూ సంప్రదాయ విలువలను కాపాడేందుకు స్వచ్ఛిదానంద స్వామి ప్రత్యేకంగా కృషి చేస్తుండడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలో ధర్మాన్ని కాపాడేందుకు స్వామీజీ నిత్యము ఉపదేశాలిస్తూ ముందుకు వెళ్లడం మనం పూర్వ జన్మలో చేసుకున్న సుకృతమని తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో పాడిపంటలు, ఆనందోత్సవాలతో విలసిల్లాలని స్వామీజీ ప్రవచనలు అందించడం గొప్ప అనుభూతిని ఇస్తున్నదని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని సచ్చిదానంద స్వామి ఆశీస్సులు అందించారని తెలిపారు. అదేవిధంగా ప్రజలంతా సన్మార్గంతో పాటు ఆధ్యాత్మిక చింతనతో పయనించాలని స్వామీజీ ప్రవచనాలు అందిస్తున్నారని చెప్పారు. స్వామి వారు ఆశీస్సులు అందించిన విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటున్నట్లు వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. స్వామీజీని కలిసి ఆశీస్సులు అందుకోవడం ఎంతో అనుభూతిని కలిగించిందని తెలిపారు. స్వామి వారి ఆధ్యాత్మిక ప్రవచనలు మానవాళికి అనుసరణీయమని, వారు సూచించిన మార్గంలో పయనించడం ద్వారా అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని రాజేందర్ రావు పేర్కొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్న బిఆర్ఎస్

**–అక్రమ కబ్జాలు కాపాడుకునేందుకే పేదలను అడ్డుపెట్టుకుంటున్న బిఆర్ఎస్...**

**గజ్వేల్ అక్టోబర్ 17(మన వార్త ప్రతినిధి జీ మురళి)**



రాష్ట్రంలో రేషన్ కార్డులు లేని మరో నాలుగు లక్షల మంది రైతులకు త్వరలోనే ప్రభుత్వం పంట మాఫీ వర్తింపజేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్, మోగుల చెరువు తండా కు చెందిన బిఆర్ఎస్ శ్రేణులు సుమారు అరవై మంది కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్న 22 లక్షల మంది రైతులకు రూ 18 వేల కోట్లు రుణమాఫీ చేసినట్లు గుర్తు చేశారు.అయితే మూసి ప్రక్షాళనతో నష్టపోతున్న వారికి ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా నిలుస్తూ ఆదుకుంటుండగా, కేటీఆర్, హరీష్ రావులు జీర్ణించుకోలేకపోతున్నట్లు విమర్శించారు. అంతేకాకుండా గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు తీవ్ర భారం అవుతుండగా, పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు, గౌరవం ఉంటుందని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలతో మమేకమై పని చేయాలని, కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యం చేయడంతో పాటు ప్రతిపక్ష పార్టీల విమర్శలను తిప్పికొట్టాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహారెడ్డి పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, సత్తయ్య, అజ్గార్, దప్పు గణేష్, అంజత్, కిష్ట రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి




**–మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి ఆధ్వర్యంలో సాయిబాబా మందిరంలో అన్నదాన కార్యక్రమం..**

**గజ్వేల్ అక్టోబర్ 17(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిదిలోని 18 వ వార్డ్ లో గల సాయిబాబా ఆలయంలో గురువారం పౌర్ణమి సందర్భంగా అర్చన, అభిషేకం, నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ శ్రీ సాయిబాబా అనుగ్రహంతో అందరూ బాగుండాలని పౌర్ణమి పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి సహకరించిన ఆలయ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు, అనంతరం యువ నాయకుడు ఎన్ సి సంతోష్ ఆధ్వర్యంలో నర్సింహా రెడ్డి, తోట అమరేందర్ రావు, సుధాకర్ రెడ్డికి శాలువాతో సన్మానించి ఆలయంలో ప్రతిరోజు విశేష పూజలు నిర్వహిస్తూ ప్రజల్లో భక్తి భావం పెంపొందిస్తున్నారని వారిని అభినందించారు, ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, కొమురవెల్లి ప్రవీణ్, ఉత్తనూరి సంపత్, బ్రాహ్మణపల్లి బిక్షపతి, సంతోష్, అత్తెల్లి బాలేష్, 18 వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులు అందుకున్న వెలిచాల రాజేందర్ రావు..

**కరీంనగర్,అక్టోబర్17( మన వార్త ప్రతినిధి):**



ఆధ్యాత్మిక గురువు, పరమ పూజ డాక్టర్ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి ఆశీస్సులను గురువారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అందుకున్నారు. హైదరాబాద్ కు వచ్చిన స్వామీజీని రాజేందర్ రావు ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా సచ్చిదానంద స్వామి నుంచి ఆశీస్సులు స్వీకరించారు. అనంతరం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ దత్తుని కృపతో ప్రపంచవ్యాప్తంగా హిందూ సంప్రదాయ విలువలను కాపాడేందుకు స్వచ్ఛిదానంద స్వామి ప్రత్యేకంగా కృషి చేస్తుండడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలో ధర్మాన్ని కాపాడేందుకు స్వామీజీ నిత్యము ఉపదేశాలిస్తూ ముందుకు వెళ్లడం మనం పూర్వ జన్మలో చేసుకున్న సుకృతమని తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో పాడిపంటలు, ఆనందోత్సవాలతో విలసిల్లాలని స్వామీజీ ప్రవచనలు అందించడం గొప్ప అనుభూతిని ఇస్తున్నదని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని సచ్చిదానంద స్వామి ఆశీస్సులు అందించారని తెలిపారు. అదేవిధంగా ప్రజలంతా సన్మార్గంతో పాటు ఆధ్యాత్మిక చింతనతో పయనించాలని స్వామీజీ ప్రవచనాలు అందిస్తున్నారని చెప్పారు. స్వామి వారు ఆశీస్సులు అందించిన విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటున్నట్లు వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. స్వామీజీని కలిసి ఆశీస్సులు అందుకోవడం ఎంతో అనుభూతిని కలిగించిందని తెలిపారు. స్వామి వారి ఆధ్యాత్మిక ప్రవచనలు మానవాళికి అనుసరణీయమని, వారు సూచించిన మార్గంలో పయనించడం ద్వారా అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని రాజేందర్ రావు పేర్కొన్నారు.


# అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి దంపతులు



**శంకరపట్నం,అక్టోబర్ 17 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం గద్దపాక గ్రామంలో గురువారం మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వ్యక్తిగత కార్యదర్శి పల్కల శ్రీనివాస్ రెడ్డి తండ్రి ప్రభాకర్ రెడ్డి(50) వ్యవసాయ పొలం వద్ద గురువారం గుండెపోటుతో మరణించాడు.మరణవార్త తెలియగానే ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హైదరాబాద్ నుంచి నేరుగా గద్దపాక గ్రామానికి సతీసమేతంగా వచ్చారు.ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి భౌతిక కాయంపై డాక్టర్ సత్యనారాయణ,డాక్టర్ అనురాధ దంపతులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

అనంతరం అంతిమయాత్ర సాగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొంత దూరం పాడె మోశారు.అంతే కాకుండా వైకుంఠధామం వద్ద ప్రభాకర్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తూ... వీడ్కోలు పలికారు.అంతిమ యాత్రలో పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్,జిల్లా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి,శంకరపట్నం, మానకొండూరు,గన్నేరువరం, బెజ్జంకి,ఇల్లంతకుంట, మండలాల పార్టీ అధ్యక్షులు గోపగోని బస్వయ్య గౌడ్, నందగిరి రవీంద్ర చారి, మోరపల్లి రమణారెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, రాఘవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మాకర్ రెడ్డి, ఒగ్గు దామోదర్,సుదగోని లక్ష్మీనారాయణ,ఓదెలు యాదవ్,ఊట్కూరి వెంకట రమణారెడ్డి,గుడిసె ఐలయ్య యాదవ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీం 84వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి

**–అర్పించిన ఆదివాసి రాష్ట్ర నాయకులు సోయం సత్యనారాయణ ఆరెం ప్రశాంత్...**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 17 ( మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కొమరం భీమ్ ఆఫీస్ నందు కొమరం భీమ్ 84 వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు ఆదివాసి రాష్ట్ర నాయకులు సోయం సత్యనారాయణ అరేం ప్రశాంత్ జల్, జంగల్, జమీన్ నినాదంతో అడవి బిడ్డల స్వేచ్ఛ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన యోధుడు, గిరిజనుల ఆరాధ్య దైవం కోమరం భీమ్ తమ భూముల్లోంచి నిర్దాక్షిణ్యంగా గెంటేయడంతో కొమురం భీమ్ ఆధ్వర్యంలో 1940 'జోడేఘాట్(బాబేఝరి) సాయుధ తిరుగుబాటు మొదలైంది ఆదివాసీల స్వయం పాలన కోసం ఆయన చేసిన జోడేఘాట్ తిరుగుబాటు మహోజ్వల చరిత్రగా నిలిచింది ఆయన పోరాట స్ఫూర్తి ఆదర్శం. కొమురం భీం ఆశయ అడుగు జాడల్లో పయనిద్దాం. గోండు వీరుడికి జోహార్లుఆదివాసి అభివృద్ధి పోరుబాట కోసం నిరంతరం కృషి సాధనతో నా గిరిజనం అడవుల్లో కొండల్లో పడుతున్న బాధలను కష్టాలను తొలగించాలని అభివృద్ధి చెందాలని రాజకీయ చైతన్యం రావాలని వైద్య విద్య ఉపాధి ఉద్యోగం వ్యాపారాల్లో అన్ని రంగాల్లో ముందుండాలని లక్ష్యంతో హక్కులు జీవోలు చట్టాలు సంస్కృతులు సంప్రదాయాలు కోల్పోకుండా వాటి పరిరక్షణకై కొమరం భీమ్, స్ఫూర్తితో ఈ తరం యువతకు ఆదర్శం ప్రతి గ్రామ గ్రామ వాడ వాడ కొమురం భీమ్ పోరాట చరిత్ర స్ఫూర్తి తో ముందుకు సాగాలని తెలియజేశారు ఆదివాసి రాష్ట్ర నాయకులు సోయం సత్యనారాయణ అరేం ప్రశాంత్ ఈ కార్యక్రమంలో కోంద్రు శ్రీరాములు, పదం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన బీఆర్ఎస్ లక్ష్మీదేవి పల్లి మండలం అధ్యక్షులుకొట్టి వెంకటేశ్వర్లు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 17 (మన వార్తా ప్రతినిధి)** కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ను బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర రావు తెలంగాణ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇక్కడ జరుగుతున్న రాజకీయ సమీకరణల గురించి, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలపై పార్టీ శ్రేణులతో చేస్తున్న ఆందోళనలను కేటీఆర్ కు తెలిపారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పార్టీ మారిన వాళ్ల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని, మునుపటికంటే ఉత్సాహంగా ప్రజల పక్షాన పనిచేయటానికి అవకాశం వచ్చిందని, పార్టీ కోసం కష్టపడ్డ వారిని పార్టీ గుర్తిస్తుందని తెలిపారు. ఆయనతో పాటు కొత్తగూడెం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్ ఉన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు..





**జమ్మికుంట, అక్టోబర్ 17( మన వార్త ప్రతినిధి):** వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, వైస్ ఛైర్మన్ దేశిని స్వప్న కోటి, సీనియర్ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్యల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వాల్మికి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువుగా జన్మించిన ప్రతి ఒక్కరు అనుసరించవలసిన ఆదర్శ కావ్య%శీ% రామాయణం అలాంటి రామాయణాన్ని రచించినది వాల్మీకి మహర్షి అని తెలిపారు. ఎందరో మహానియులు జన్మించిన పుణ్యభూమి భారత భూమి అని తెలిపారు. ఈ తరం వారు అలాంటి మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతారు అని అన్నారు. వాల్మికి చరిత్రను వివరించారు. ఒకానొక సమయంలో 12 సంవత్సరాల పాటు వర్షాలు కురియక తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్న సమయంలో రత్నాకరుడు భార్యాబిడ్డలను పోషించుకోవడానికి అడవి మార్గంలో ప్రయాణించే వారిని అటకాయించి దారికాచి దోచుకునేవాడు. ఒకసారి నారద మహర్షి అదే మార్గంలో ప్రయాణిస్తు తారస పడ్డాడు. అదే సమయంలో నారాధుడు రత్నాకారునితో నీవు చేసే పాపములో నీ భార్య పిల్లలు కూడా పాపం చుట్టుకుంటుందండంతో నారదుడు రత్నాకరునికి నీ పాపం పోయే ఉపాయం చెబుతాను విను అంటూ రామ నామాన్ని జపిస్తూ తపస్సు చేసుకోమంటాడు. బోయవానికి 'రామ' నామం పలకడానికి నోరు తిరగక 'మరా' 'మరా' అనడం మొదలు పెడతూ.. వేగంగా 'మరా మరా' అని పలికితే అదే రామ నామ తారక మంత్రంగా మారింది. ఇలా ఎన్నో సంవత్సరాలు గడిచిపోయాయిపేదరికంలో ఉన్నప్పుడు చేసిన తప్పులను తెలుసుకొని సన్మార్గంలో నడిచిన మొహాన్నతమైన వ్యక్తి వాల్మీకి అని వారు గుర్తు చేసారు. ఇప్పుడు ఉన్న సమాజంలో ధర్మం, న్యాయం, మంచి, చేదు వంటివి గ్రహించడం లేదని, తప్పును గుర్తించి సన్మార్గంలో నడిస్తే వారి జీవితానికి సార్థకం అవుతుందని, దొంగ నుండి పవిత్ర గ్రంధం అయిన రామాయణాన్ని రచించించిన మహోన్నత వ్యక్తిగా మారాడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, కౌన్సిలర్లు బొంగొని వీరన్న, బచ్చు శివ శంకర్, ఎలగందుల స్వరూప శ్రీహరి, దేశిని రాధ సదానందం, పిట్టల శ్వేతా రమేష్, మొలుగూరి దిలీప్ లతో పాటు మున్సిపల్ ఏఈ నరేష్, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి..




**వేములవాడ, అక్టోబర్ 17 (మన వార్త ప్రతినిధి నందు రావు):** నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి తోడ్పాటు అందిస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి, హన్మజిపేట గ్రామాల్లో పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిద చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్నా నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు, ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తోందని అందులో భాగంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంచడం జరిగిందని పేర్కొన్నారు.

## కురుమూర్తి స్వామి దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం కలెక్టర్ విజయేంద్ర బోయి

**–మహబూబ్నగర్ జిల్లా**

దేవరకద్ర నియోజకవర్గం చిన్నచింతకుంట మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో సప్తగిరుల మధ్య స్వయంభుగా వెలిసిన శ్రీ కురుమూర్తి స్వామినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదంలు అందజేశారు. ఆలయ సాంప్రదాయ ప్రకారంగా కలెక్టర్ అర్చకులు ఆలయ పాలక సిబ్బంది సన్మానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ కురుమూర్తి స్వామి ని దర్శించుకోవడం మా పూర్వీకులు చేసిన పూర్వజన్మ సుకృతమని అన్నారు. ఆలయ అర్చకులను స్వామి విశిష్టతల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారుల పాల్గొన్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామి వారి బ్రహ్మోత్సవాల కమిటీ సమావేశం



శ్రీ కురుమూర్తి స్వామి వారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని దేవరకద్ర శాసన సభ్యులు జి.మధు సూదన్ రెడ్డి అధికారులను కోరారు. అక్టోబర్ 31నుండి నవంబర్ 18 వరకు నిర్వహించనున్న కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల విషయమై గురువారం అయన చిన్నచింతకుంట మండలం, అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయ ఆవరణలో అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆద్వర్యం లో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల విషయమై ఈ నెల 5 న జిల్లా స్థాయి సమావేశం నిర్వహించడం జరిగిందని ,బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకుగాను వివిధ కమిటీలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఆయా కమిటీలు వారికి కేటాయించిన విధులను తు.చ తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు .ముఖ్యమైన రోజులలో అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకుగాను ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని , ఈ కంట్రోల్ రూమ్ లో 24 గంటలు పనిచేసే విధంగా షిఫ్ట్ పద్ధతిలో సిబ్బందిని నియమించాలని, ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే తక్షణమే కంట్రోల్ రూమ్ కి తెలియజేయాలని ఆదేశించారు. ఉత్సవాలు నిర్వహించినన్ని రోజులు తాగునీరు, 24 గంటల విద్యుత్ సరఫరా, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేం ద్ర ప్రతాప్, టెంపుల్ చైర్మన్ గోవర్ధన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పద్మ ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి, డిపిఓ పార్థ సారథి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేందర్ రెడ్డి ,దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మధునేశ్వర్ రెడ్డి ,చిన్న చింతకుంట మండల స్పెషల్ ఆఫీసర్ డివైఎస్ఓ శ్రీనివాస్,మిషన్ భగీరథ మహబూబ్ నగర్,వన పర్తిఎస్. ఈ .లు జగన్ మోహన్,వెంకట రమణ, ఈ. ఈ పుల్లా రెడ్డి లు తదితరులు వారి శాఖల ద్వారా చేపట్టనున్న కార్యక్రమాలపై వారి కార్యాచరణ ప్రణాళికను వివరించారు.

## వేములవాడ నియోజకవర్గంలోని బి ఎస్ పి పార్టీ మండల కమిటీల రద్దు

**–గసికంటి అరుణ్ బీఎస్పీ వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు ...**




**వేములవాడ అక్టోబర్ 17 మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** వేములవాడ నియోజకవర్గంలోని బహుజన్ సమాజ్ పార్టీ అన్ని మండలాల కమిటీలను రద్దు చేస్తున్నట్లు వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు గసికంటి అరుణ్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు వేములవాడ నియోజకవర్గం లోని ప్రస్తుతం ఉన్న అన్ని మండలకమిటీలను రద్దు చేయడం జరిగిందని త్వరలో బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తల, సభ్యుల సహకారంతో సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు స్థానిక సంస్థల ఎలక్షన్లలో ప్రతి కార్యకర్త చురుకైన పాత్ర పోషించి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషిచేసి పార్టీని అగ్రభాగాన నిలబెట్టాలని కోరారు. మండల కమిటీల రద్దు ఆదేశాలు ఈరోజు 17-10-2024 నుండి అమలు పరుచడం జరుగుతుంది కావున నాయకులు గమనించగలరని అన్నారు. తేది 25/10/2024/రోజున వేములవాడ నియోజకవర్గంలో ముఖ్య నాయకుల, కార్యకర్తల సమీక్షా సమావేశం నిర్వహించి అదే రోజు అన్ని మండలాల కమిటీలు వేయడం జరుగుతుందని అన్నారు.

## రాజన్న ఆలయ ఉద్యోగి బొడుసు మహేష్ కు పదోన్నతి..



**వేములవాడ, అక్టోబర్ 17 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న ఆలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న బొడుసు మహేష్ కు సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి ఉత్తర్వులు గురువారం ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈఓ శ్రవణ్, పర్యవేక్షకులు పూజిత ,సీనియర్ అసిస్టెంట్ పురాణం వంశీ కూరగాయల శ్రీనివాస్ లు ఉన్నారు.

## బదిలీపై వెళ్లిన విద్యుత్ ఉద్యోగులను సన్మానించిన గ్రామస్తులు



**శంకరపట్నం,అక్టోబర్ 17(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్ కుమార్)** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో గత 3 సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన విద్యుత్ ఉద్యోగులను గ్రామస్తులు సన్మానించారు. లైన్ ఇన్స్పెక్టర్ చౌడమల్ల శ్రీనివాస్ హుజురాబాద్ కు, లైన్ మెన్ వెంకటేశం తాడికల్ సబ్ స్టేషన్ ఆపరేటర్ గా, అసిస్టెంట్ లైన్ మేన్ న్యాత రమేష్ రాయికల్ గ్రామాలకు బదిలీ పై వెళ్లగా గురువారం మొలంగూర్ సబ్ స్టేషన్ ఆవరణలో గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. రాత్రింబవళ్లు అందుబాటులో ఉండి గ్రామ ప్రజలకు సేవ చేశారని సేవలను కొనియాడారు. కొత్తగా విధుల్లోకి చేరిన ఉద్యోగులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు రైతులు పాల్గొన్నారు.

## యోజకవర్గ అభివృద్దే ప్రథమ కర్తవ్యం ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



**కుత్బుల్లాపూర్,అక్టోబర్,17,(మన వార్త)** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో దాదాపు 61 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, పార్కు సుందరీకరణ, ఓపెన్ జిమ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనుల్లో భాగంగా 10వ వార్డులో 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న పార్కు సుందరీకరణ, 14వ వార్డులో 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఓపెన్ జిమ్ ఏర్పాటు, 15వ వార్డులో 17 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణం, 17వ వార్డులో 24 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు చింతల దేవేందర్ యాదవ్, తెల్ల కృష్ణవేణి వినోద్ కుమార్, డప్పు కిరణ్, లక్ష్మణ్ గౌడ్, శివ గౌడ్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, డైరెక్టర్ మధు సూధన్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కె.శ్రీహరి, డిఈ నరేష్, కో-ఆప్షన్స్ సభ్యులు జంగాల వెంకటేష్, సీనియర్ నాయకులు బూర్గుబావి సత్యనారాయణ, భూ లక్ష్మణ్, మధు యాదవ్, గిరి, రఘునాథ్, సుదర్శన్, రమేష్, చింత యాదవ్ మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర ఉపాలి విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయండి



**-కర పత్రాన్ని ఆవిష్కరించిన...**

**జమ్మికుంట, అక్టోబర్ 17( మన వార్త ప్రతినిధి):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం లో అక్టోబర్ చివరి వారంలో జంబుద్వీప మహా కవి చక్రవర్తి ఎర్ర ఉపాలి విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా కవులు కళాకారులు, మేధావులు కలుస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కరపత్రాల ఆవిష్కరణలో భాగంగా జమ్మికుంట పట్టణంలో టి జి పి ఎ రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ కళాకారులు అంబాల ప్రభాకర్ (ప్రభు) నివాసంలో కరపత్రాల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజాస్వామ్యవాదులు ప్రజా సంఘాలు, బహుజన మేధావులు కళా సంఘాలు, మేధావులు, సాహితీవేత్తలు కవులు గాయకులు పెద్ద ఎత్తున తరలి ఎర్ర ఉపాళి విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్ర ఉపాలి కుమారుడు ఎర్ర సూర్య నేనే,ప్రముఖ బహుజన వాగ్గేయకారుడు మచ్చ దేవేందర్,ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామంచ భరత్ తదితరులు పాల్గొన్నారు..

## రైతును రాజు చేయాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పం

**-మా ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం...**
**-ప్రభుత్వ మద్దతు ధరకు చివరి గింజ వరకు ధాన్యాన్ని కొంటాం..**
**-సన్నరకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్..**

**కోనరావుపేట, అక్టోబర్ 17 (మన వార్తా ప్రతినిధి)**
ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ దళారీ వ్యవస్థకు స్వస్తి పలికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కొనుగోలు కేంద్రాల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పజెప్పడం జరిగిందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు ఉచిత విద్యుత్ పంపిణీ ఫైల్ పై తొలి సంతకం చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కొనుగోళ్ళు ఆలస్యమయ్యాయని, దీని వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారని ఆరోపించారు. ప్రస్తుతం సమయానికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని, క్షేత్ర స్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.రైతుల సంక్షేమం కోసం ఆనాడు రాజశేఖర్ రెడ్డి అహర్నిశలు శ్రమించేవాడని, అదే స్ఫూర్తితో ప్రస్తుతం రేవంత్ రెడ్డి గారు రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ పరంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రాధాన్యత క్రమంలో పెట్టిన 9 ప్రాజెక్టుల్లో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ఉందని, మన ప్రాంతంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా మరింత సస్యశ్యామలం అవుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. మల్కపేట రిజర్వాయర్ లో నీటిని నింపి కోనరావుపేట మండలంలోని సుమారు 7 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఆర్డీఓ శేషాద్రి,అధికారులు, ప్యాక్స్ చైర్మన్ నర్సయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు జగన్ రెడ్డి, మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, జిల్లా నాయకులు ప్రభాకర్, మండల నాయకులు మరియు పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సుభాష్ కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ



**హసన్ పర్తి అక్టోబర్ 17(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్)**:ఇటీవల మృతి చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ నాయకపు సుభాష్ గౌడ్ కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం పరామర్శించారు. హసన్ పర్తి మండలం బీమారంలోని వారి నివాసానికి ఎర్రబెల్లి వెళ్లి సుభాష్ చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సుభాష్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపి, మనోధైర్యాన్ని అందించారు. ఎర్రబెల్లి వెంట హసన్ పర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బండి రజినీ కుమార్,స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు అటికం రవీందర్, లక్ష్మణ్,నాగరాజు తదితరులు ఉన్నారు.

## మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ భద్రాద్రి జిల్లా పర్యటన వాయిదా నాయకుల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 17 ( మన వార్తా ప్రతినిధి)**కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం అగ్రకులాల బెదిరింపులతో బీసీ వర్గానికి చెందిన ఓ ఎంపీ గొంతు మూగబోయిందా. ఇప్పుడు ఇదే విషయం జిల్లా కేంద్రం కొత్తగూడెంలో చర్చనియాంశంగా మారింది. బీజేపీ జిల్లా పార్టీలో ఇలాంటి ఘటనల వల్ల పార్టీ పరువు పోవడం ఖాయమన్న సంగతి కూడ మర్చిపోయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీసీ గొంతుక, జాతీయ నాయకుడు, మాజీ మంత్రి, తెలంగాణ ఉద్యమకారుడు, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ గొంతును భద్రాద్రి జిల్లాలో వినపడకుండా చేసారని పార్టీ నేతలు కొందరు బహిరంగంగా విమర్శిస్తున్నారు. బీసీ అగ్రనేతకే ఇలాంటి పరిస్థితి ఎదురైతే సాధారణ బహుజనుల పరిస్థితి ఏమిటని నిలదీస్తున్నారు. రాజీనామా చేస్తామన్న కొందరు అగ్రకుల నాయకుల మాటకు విలువిచ్చి ఈటెల పర్యటనను మార్చేసిన పార్టీ అధిష్టానంపై భద్రాద్రి బహుజన నాయకులు, కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు

## సద్గురు సాయినాథుని సన్నిధిలో ప్రత్యేక పూజలు..



**-అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం**

**బోయిన్పల్లి అక్టోబర్ 17 ( మన వార్త ప్రతినిధి జాయరపు శ్రీధర్ )**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం స్థంభంపల్లి గ్రామంలోని సద్గురు సాయినాధుని ఆలయంలో ప్రతి రోజూ ప్రత్యేక పూజలు డాక్టర్ శ్రీశ్రీశ్రీ దేవదాసు గురూజీ చేస్తున్నారు. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం జరిగి సంవత్సరం పూర్తయిన నేపథ్యంలో వైభవంగా పూజ కార్యక్రమాలు చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. సాయినాథుని, దత్తాత్రేయ స్వామి వారికి మొక్కులు చెల్లించుకొని,నైవేద్యాలు ప్రసాదాలు సమర్పించారు. ఆలయం భక్తులతో కోలాహలంగా కనువిందు చేసింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మిపతి గౌడ్,నోముల కరుణాకర్ రెడ్డి,సుదగోని గణేష్ గౌడ్,బుర్ర రామకృష్ణ,రాములు,యాదగిరి, కరుణాకర్,స్వామితో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ అరుణ్ కుమార్ త్యాగిపై దాడి..



**-పక్కా ప్రణాళికతో నాపై ఈ దాడి...**

**మేడ్చల్ జిల్లా అక్టోబర్ 17 మనవార్త ప్రతినిధి :**సంతోష్ నగర్ లోని తన ఇంటివద్దనుండి ఉదయం తొమ్మిది గంటల సమయంలో కారులో బయటకు వెళ్తుండగా మేస్త్రి బాలరాజు అతని కూతురు మరో నలుగురు మహిళలతో కలిసి కారునును అడ్డగించి రాళ్ళతో విచక్షణా రహితంగా దాడి చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. దాడిలో కారు అద్దాలు ధ్వంసం కాగా, త్యాగి చేతిపై ఒంటిపై బలమైన గాయాలు అయ్యాయి. అంతటితో ఆగకుండా అతని మెడలోని రెండుతులాల రుద్రాక్ష పొదిగి ఉన్న బంగారు చైన్ ను, ఎనభై వేల రూపాయల విలువైన శామ్సంగ్ మొబైల్ ఫోన్, క్రెడిట్ కార్డును లాక్కున్నారు. బాధితుడు 100 కు కాల్ చేసి పిర్యాదు చేయగా వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితున్ని రక్షించి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాధితుడు అరుణ్ కుమార్ త్యాగి మీడియాతో మాట్లాడుతూ పక్కా ప్రణాళికతో నాపై ఈ దాడి జరిగిందని, దీని వెనకాల ల్యాండ్ గ్రాబర్ నారాయణ హస్తముందని అన్నారు. నాపై దాడి చేసిన మహిళలు జవహర్ నగర్ లో ఎక్కడ ప్రభుత్వ భూములు కబ్జా జరిగినా, అక్రమ నిర్మాణాలు వెలసినా ఒక పథకం ప్రకారం అక్కడ తిష్ట వేసి వార్తలు రాసే విలేకరులను టార్గెట్ చేస్తూ వారిపై దాడులు చేయడం, ఎస్ సి, ఎస్టీ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేయడం అలవాటుగా మారిందని అన్నారు. దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి అక్రమార్కులను భూమాఫియాను కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు.

# నిరుపయోగంగా పబ్లిక్ టాయిలెట్లు..



**-నిర్వహణ లేక నిరుపయోగం...**
**- ప్రజల సొమ్ము పరుల పాలు...**

**జమ్మికుంట, అక్టోబర్ 17( మన వార్త ప్రతినిధి):**
స్వచ్ఛత సాధించే దిశగా ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్స్ నిరూపయోగంగా మారాయి పర్యవేక్షణ లోపం కారణంగా టాయిలెట్లు నిర్వహణ గాలికి వదిలారు వినియోగంలోకి తీసుకురాకుండా చోద్యం చూస్తున్నారు. వాణిజ్య వ్యాపారరాగానికి పెరున్న జమ్మికుంట పట్టణానికి వివిధ ప్రాంతాల నుంచి నిత్యం వేలాది మంది ప్రజలు తమ వ్యాపారాల నిమిత్తం పట్టణానికి వాస్తు వెళ్తుంటారు. దీనిని దృష్టిలో ఉంచుకొని అందరికీ అందుబాటులో ఉండే విధంగా పట్టాంలో పలు చోట్ల పబ్లిక్ టాయిలెట్ల ను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వ పథకాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఇది ఇప్పటివరకు బాగానే ఉంది పట్టణంలో కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛభారత్ అనే కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో స్థానిక ప్రజల కోసం ఏర్పాటుచేసిన టాయిలెట్ల వినియోగం స్థానిక అధికారుల నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారాయి. స్థానిక పట్టణంలోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన టాయిలెట్ల కు తాళాలు వేయడం, దాని చుట్టూ చెత్తాచెదారంతో నిండిపోవడం స్థానిక ప్రజలను విస్మయానికి గురిచేస్తోంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకానికి సంబంధిత అధికారులు కొన్ని స్థలాలను గుర్తించి టాయిలెట్లను ఏర్పాటు చేశారు. పర్యవేక్షణ లోపంతో నిరుపయోగంగా తయారై పనికిరాకుండా పోతున్నాయి. ఏర్పాటు చేసిన టాయిలెట్స్ పై అధికారులు దృష్టికి పెట్టకవడంతో శిథిలావస్త దిశగా వెళ్తున్నాయి. ఇకనైనా స్థానిక అధికారులు దీనిపై స్పందించి ప్రజల కోసం ఏర్పాటుచేసిన టాయిలెట్స్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చి ప్రజా ప్రజాధనం వృధా కాకుండా చూడాలని స్థానిక ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## పదవి లేకున్నా ప్రజా సేవ చేస్తున్న తాండ్ర ఆశాదిప్ రెడ్డికి ఉన్నత హోదాకల్పించండి



**అక్టోబర్ 17 మన వార్తా ప్రతినిధి**
పేద ప్రజల ఆశా కిరణం కాంగ్రెస్ నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి తాండ్ర గ్రామస్తులు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన కాయితి ప్రభాకర్ రెడ్డి కుమారుడు కాంగ్రెస్ యువ నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి కి ఏలాంటి పదవి లేకుండా తన సొంత డబ్బులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని ఇప్పటివరకు సుమారు కోటిన్నర వరకు ప్రజా సంక్షేమ పనులు చేశారని ఎన్నో దేవాలయాలకు విరాళాలు ఇవ్వడం జరిగిందని ఏ పదవి లేకుండా ఎన్ని చేస్తున్న ఆ వ్యక్తికి కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి ఉన్నత పదవి ఇవ్వాలని తాండ్ర గ్రామ ప్రజలు కోరారు. ప్రజాసేవ చేయడంలో తనకు తానే సాటి అని చాటి చెప్పే నాయకుడిగా పేద ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ తనమంచిమనసుచాటుకుంటున్నాడు. తను చేస్తున్న సేవలకు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాడనిఅంటున్నారు. కల్వకుర్తి,అచ్చంపేట,నియోజకవర్గాలలో పేద ప్రజలకు ఆర్థిక సహాయాలు, ఆపదలో ఉన్నాను అని అన్న ప్రతి పేదవాడికి. నియోజకవర్గ ప్రజలకు వెన్ను దన్నుగా నిలిచి వెన్నుతట్టి ఆదుకోవడం,అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల ఆకలి తీరుస్తున్నాడు,ఇటువంటి సేవ కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నాడు. తాండ్ర గ్రామంలో తన సొంత నిధులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు,తాండ్ర గ్రామంలోనే కాకుండా జూపల్లి, గోకారం,చంద్రాయన్ పల్లి ఇలా చెప్పుకుంటూ పోవాలంటే చాలా గ్రామాలలో కాయితి ఆశాదీప్ రెడ్డి సేవలు అందుతున్నాయి. తన జీవితం ఎప్పుడూ ప్రజాసేవకే అంకితం చేస్తూ పేద ప్రజల అభివృద్ధి కోసమే పని చేస్తానని కాంగ్రెస్ నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి అంటున్నారు. పేద ప్రజల కు దేవుడుల సేవ చేస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆశాదీప్ రెడ్డిని ఎలాంటి పదవి లేకుండా సేవ కార్యక్రమాలతో సంతృప్తి చెందిన ప్రజలు,ఒక ప్రజా ప్రతినిధిగా చూడడమే తమ ముందున్న కర్తవ్యం అని అంటున్నారు. ఆపదలో పిలిస్తే పలికే అన్నగా,ఒక ఇంటి పెద్దగా ప్రజల ఆశీర్వాదం పొందుతున్న ఆశాదీప్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ప్రజలు ఆశీర్వదిస్తున్నారు.

# లక్కీడ్రా స్కీమ్ పేరుతో మోసాలు చేసిన నిందితులు అరెస్ట్



**-రిమాండ్ కు తరలించిన చిన్నాంబావి ఎస్ఐ పబ్బతి రమేష్..**
**-రిమాండ్ లో చిన్నంబావి మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్..**

మహబూబ్ నగర్ :అడ్డదారిలో లక్షాధికారి కావాలని కొందరు కలలుగంటారు. ఆ కలలను సహకారం చేసుకోవాలని వారు ఎంతటి వరకైనా తెగిస్తారు. అలాంటివారు కేవలం దళిత, బహుజనుల అమాయక ప్రజలనే టార్గెట్ చేసుకొని మోసాలకు పాల్పడుతూ లక్ష అధికారులు అవుతుంటారు. ఇలాగే 2021లో కొందరు కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో షణ్ముఖ ఏజెన్సీ పేరుతో ఎలాక్ట్రానికి మీడియా రిపోర్టర్లు లక్కీడ్రా స్కీమ్ లు నిర్వహించి లక్ష్యాధికారులయ్యారు. కట్టడి చేయాల్సిన అప్పటి పోలీసులు ముడుపులకు ఆశపడి సహకరించారు. వారిపై డీజీపీ వరకు ఫిర్యాదులు ఉన్నాయి. కానీ ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. అయితే అందరు పోలీసులు ఒకేలా ఉండరు. కొందరు సిన్సియర్ గా విధులు నిర్వహించే ఎస్ఐలు కూడా ఉంటారు. అలాంటివారు ఇలాంటి లక్కీ డ్రా స్కీమ్ లను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించారు. ఇప్పుడు ఇదే జరిగింది. వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలో కొందరు 2022లో తిరుమలై లక్కీ డ్రా స్కీమ్ లు నిర్వహించారు. వేల మంది అమాయక ప్రజలతో నెలకు వెయ్యి రూపాయల చొప్పున 16 నెలలు డబ్బులు కట్టించుకొని మోసాలకు పాల్పడ్డారు. చర్యలు తీసుకోవాల్సిన అప్పటి పోలీస్ అధికారులు ముడుపుల అవతారం ఎత్తారు. దీనితో బాధితులు ప్రస్తుతం ఉన్న చిన్నంబాయి పోలీస్ స్టేషన్ ఎస్సై పబ్బతి రమేష్ కు ఫిర్యాదు చేశారు. దీనితో వారు విచారణ చేపట్టారు.. దీనికి కారకులైన వారిపై నిందుతులైన పసుపుల రంజిత్ కుమార్ చిన్నంబావి మాజీ సర్పంచ్, బడికల లక్ష్మణ్ అయ్యవారిపల్లికి చెందిన వారిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కు తరలించారు. కేసును మరింత దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## మన పిల్లలకు విద్య అనే ఆయుధాన్ని అందిద్దాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే

**-మహబూబ్ నగర్ పట్టణం క్రౌన్ ఫంక్షన్ హాలు..**

శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. ఈ రోజు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రౌన్ ఫంక్షన్ హాలు లో , మిల్లీ మహాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన, ఆల్ ఇండియా మిల్లీ తాలిమి కాన్ఫరెన్స్ కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఒక మహిళ విద్యావంతురాలు అయితే, ఒక కుటుంబం లోని వాలందరూ కూడా విద్యావంతులుగా మారుతారని , అందుకే ఆడపిల్లలకు విద్యను అందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. విద్య అనేది ఆయుధం లాంటిదని, వారికి జీవితాంతం రక్షణగా ఉంటుందని , ప్రపంచంలో ఎక్కడైనా మెరుగైన జీవనోపాధి పొందవచ్చు అని ఆయన చెప్పారు. గతంలో మహబూబ్ నగర్ జిల్లా వలసల తోటి, లేబర్ పనులు చేస్తూ జీవనం సాగించే వారని, కానీ, సమాజం మారింది, మనం కూడా మారాలని , ఇప్పుడు పూర్తిగా మహబూబ్ నగర్ రూపురేఖలు మార్చాల్సిన అవసరం ఉందని అందుకే మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. పయనీర్ పేరుతో రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా మన మహబూబ్ నగర్ నియోజకవర్గం లో 200 మంది నిరుపేద విద్యార్థులకు మెడికల్ మరియు ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ లో నిష్ణాతులైన అధ్యాపకులతో శిక్షణ ఇప్పిస్తున్నామని, ఎవరైనా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రభుత్వ ఇంజనీరింగ్ లేదా మెడికల్ కాలేజీ లో ఉచితంగా సీట్లు పొందే అవకాశం ఉంటుంది అని ఆయన చెప్పారు. పిల్లల చదువు అన్నది సమాజం బాధ్యత మరియు కుటుంబ సభ్యుల బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి కాన్ఫరెన్స్ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని కాన్ఫరెన్స్ వల్ల మన మహబూబ్ నగర్ విద్యార్థులకు ఎంతో మేలు చేస్తాయని ఆయన చెప్పారు.

## గ్రూప్ 1మెయిన్స్ పరీక్షలను సజావుగా నిర్వహించాలి సి ఎస్ శాంతి కుమారి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 17 (మన వార్త ప్రతినిధి)** హైదరాబాద్ : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షలను సజావుగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ, శాంతి కుమారి అధికారులను ఆదేశించారు.

ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరిగే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ శాంతి కుమారి, గురువారం సచివాలయం నుంచి అన్ని జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఏవిధమైన పొరపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారుల కు ఆదేశాలు జారీ చేశారు.టీజీపీఎస్సీ కార్యాలయం నుంచి చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు, సచివాల యం నుంచి డీజీపీ జితేం దర్, కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్, ఎస్పీడీ సీఎల్ ఎండీ ముష్రాఫ్ అలీ, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్ తదితర అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 34,383 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. హెచ్ఎండీఏ పరిధిలో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సీఎస్ శాంతి కుమారి.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్..



**వేములవాడ, అక్టోబర్ 17 (మన వార్త ప్రతినిధి నందు రావు):** కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.

## ప్రభుత్వ రేషన్ బియ్యం 14 క్వింటాళ్ల పట్టివేత



**మర్కుక్ అక్టోబర్ 17, (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా మర్కుక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చేబర్తి గ్రామ శివారులో మాలోత్ ప్రవీణ్, వయస్సు 24 సంవత్సరములు, గ్రామం పుట్టగూడెం, మండలం రాజపేట, జిల్లా యాదాద్రి భువనగిరి, ట్రాలీ ఆటో నెంబర్ గల దానిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారంపై మర్కుక్ ఎస్ఐ దామోదర్ సిబ్బందితో కలిసి వెళ్లి పట్టుకుని అక్రమ రవాణా చేస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ సందర్భంగా మర్కుక్ ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

### ఎట్టకేలకు సెన్సార్ పూర్తి చేసుకున్న కంగనా రనౌత్ ఎమర్జెన్సీ సినిమా..

# రిలీజ్ ఎప్పుడంటే..?




**మన వార్త** బాలీవుడ్ ప్రముఖ హీరోయిన్ కంగనా రనౌత్ ఎమర్జెన్సీ అనే చిత్రంలో నటిస్తోంది. ఈ చిత్రం 1975లో దివంగత ప్రధానమంత్రి ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయంలో జరిగిన కొన్ని వాస్తవిక సంఘటనల ఆధారంగా తెరకెక్కించారు.అయితే ఈ చిత్రంలో మెయిన్ లీడ్ పాత్రలో నటించిన కంగనా దర్శకత్వం వహించింది.అలాగే ప్రముఖ సినీ నిర్మాణ సంస్థ అయిన జీ5 తో కలసి సంయుక్తంగా నిర్మించింది. ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని విడుదల కావలసి ఉండగా సెన్సార్ సర్టిఫికెట్ విషయంలో పలు అభ్యంతరాలు ఉండడంతో రిలీజ్ ఆగిపోయింది. దీంతో ఈ సెన్సార్ విషయంలో కంగనా రనౌత్ కోర్టు ని ఆశ్రయించగా పలు అభ్యంతర సన్నివేశాలను కట్ చేసి సినిమా ని రిలీజ్ చేసుకోవచ్చని కోర్టు తీర్పునిచ్చింది.అయితే తాజాగా మరోసారి సెన్సార్ బోర్డు ఎమర్జెన్సీ చిత్రాన్ని చూసి సెన్సార్ సర్టిఫికెట్ ని జారీ చేసింది. దీంతో ఈ విషయంపై నటి కంగనా రనౌత్ సోషల్ మీడియా వేదికగా స్పందించింది. ఇందులోభాగంగా "మా సినిమా ఎమర్జెన్సీకి సెన్సార్ సర్టిఫికేట్ వచ్చినందుకు సంతోషంగా ఉంది, త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాము. మీ సహనం మరియు మద్దతు కోసం ధన్యవాదాలు." అని ట్వీట్ చేసింది. దీంతో కంగనా రనౌత్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయం ఇలా ఉండగా గతంలో పంజాబ్ రాష్ట్రానికి చెందిన పలు సిక్కు శనగలు సంఘాలు ఎమర్జెన్సీ చిత్రహంలో మత విద్వేషాలు రచ్చగొట్టే మరియు అభ్యంతరకర సన్నివేశాలు ఉన్నాయని కాబట్టి ఈ చిత్రాన్ని విడుదల నిలిపివేయాలని ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటినుంచి ఎమర్జెన్సీ చిత్రం కష్టాలు ఎదుర్కుంటోంది.

## ఇల్లంతకుంటలో కన్నులపండుగగా అయ్యప్ప స్వామి అఖండ భజన కార్యక్రమం



**ఇల్లంతకుంట అక్టోబర్: 17( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో అయ్యప్ప స్వామి అఖండ భజన సంకీర్తనలు లోకాకల్యాణర్థం కన్నులపండుగగా, అంగరంగ వైభవం గా జరిగాయి. ఇట్టి మహోత్తర కార్యక్రమానికి గురు స్వాములు ముఖ్య అతిథులుగా పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మరక్షనే ధ్యేయంగా ప్రపంచమంతా చాటుతూ, ఇల్లంతకుంట లో నీ ప్రాణమే నా గానం లో భాగంగా 44వ వేదిక గా అఖండ భజన కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. మాలధరణి సమయమే కాకుండా 365 రోజులు భక్తులు హిందూ ధర్మాన్ని కాపాడుతూ ఆ అయ్యప్ప స్వామి సేవలో తరించాలని గురు స్వాములు హితాబోధ చేశారు. కార్యక్రమం లో భాగంగా మండలంలోని అనంతారం గ్రామ చిన్నారుల రాధాకృష్ణ భజన భక్త బృందం కళాకారుల నాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. చిన్నారులకు పలువురు మండల ప్రముఖులు అభినందనలు తెలియజేసారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు మండల కేంద్రంలో అయ్యప్ప నామ స్మరణ తో భజన సంకీర్తన లతో మారుమోగింది. అనంతరం సాయంత్రం వేళ అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమన్ని రాజరాజేశ్వరి గార్డెన్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అఖండ భజన కార్యక్రమం లో భజన బృందం భక్తులు, మహిళలు పాల్గొని అయ్యప్ప కృపకు పాత్రులైన్నారు. ఈ కార్యక్రమం లో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు రాజ్ దేశ్ పాండే, ప్రముఖ గురు స్వాములు కేశవ గురు స్వామి,హరినారాయణ గురు స్వామి, సతీష్ గురు స్వామి, ఏడుకొండలు రెడ్డి స్వామి,అయ్యప్ప భక్తులు ఈదుల రవీందర్ రెడ్డి, ఎర్రోజు గోపాల్ చారి, రఘు స్వామి,బొల్లం వెంకటేశం, చక్రధర్ రెడ్డి,వొళ్ళాల పర్శరాము, నాగసముద్రాల బాలకృష్ణ లతో పాటు మండల పుర ప్రముఖులు, మహిళలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జీవంజి దీప్తి ని అభినందించిన తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి



**-కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఓదెల నరేష్.....**

**వేములవాడ అక్టోబర్ 17 (మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** వేములవాడ దర్శనానికి వచ్చిన జీవంజీ దీప్తికి వేములవాడ అనుబంధ దేవాలయమైన భీమేశ్వరాలయంలో సన్మానించిన వికలాంగుడు ఓదెల నరేష్జీ వంజి దీప్తి తండ్రి యాదగిరి ధనలక్ష్మి గ్రామం కళ్ళెడ వరంగల్ జిల్లా వాస్తవ్యులు జీవంజి దీప్తి రన్నింగ్ ప్రైజ్ లో 400 మీటర్లు ప్యారెస్ లో జరిగింది బ్రాంజి మెడల్ వచ్చింది ఇంటర్నేషనల్ ఏడు అవార్డులు తీసుకున్నారు అవి మోరాకో ఆస్ట్రేలియా చైనా జైపాన్ ఫ్యాన్స్ బ్యాకప్ ప్యారిస్ ఒలంపిక్స్ ఇంటర్నేషనల్ అవార్డులు గోల్డ్ పథకాలు ఏడు దేశాలలో జీవంజి దీప్తి సాధించింది .స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీవంజి దీప్తికి 30 లక్షలు గోల్డ్ మెడల్ ఇవ్వడం జరిగింది .అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కోటి రూపాయల ఆర్థిక సహాయం మరియు వరంగల్ జిల్లాలో 500 గజాల భూమిని కూడా ఇవ్వడం జరిగింది.జీవంజి దీప్తి వారి కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వేములవాడ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా వికలాంగుడు ఓదెల నరేష్

## భవాని అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో


### ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షునికి, పట్టణ అధ్యక్షునికి ఘన సన్మానం



**వేములవాడ,అక్టోబర్ 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** వేములవాడ పట్టణంలోని భవాని అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజున జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన బుస దశరథం కు మరియు వేములవాడ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా ఎన్నికైన సిద్ధంశెట్టి వేణుకు భవాని అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుల వారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరం కలిసికట్టుగా ఆర్యవైశ్య అభివృద్ధికి పాటుపడదామని అన్నారు.ఈ కార్యక్రమంలో భవాని అభ్యుదయ సంఘం అధ్యక్షులు మాడిశెట్టి మహేష్ మరియు ప్రధాన కార్యదర్శి దెబ్బేటి శ్రీనివాస్ మరియు కోశాధికారి కంటాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ దొంతుల శ్రీనివాస్, కార్యదర్శి కొమరవెల్లి సంతోష్,సహాయ కార్యదర్శి బాశెట్టి వెంకటేశం మరియు ఆర్యవైశ్య పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశంలో ఎగురుతున్న విమానంలో

# పొట్టేల్ సినిమా ప్రమోషన్స్




**మన వార్త** తెలుగు ప్రముఖ హీరోయిన్ అనన్య నాగళ్ల మరియు నూతన హీరో యువచంద్ర జంటగా పొట్టేల్ అనే సినిమా నటిస్తున్నారు. ఈ సినిమాకి సాహిత్ మోత్కురి దర్శకత్వం వహిస్తున్నాడు.ఇక ఈ సినిమాలో సింగర్ మరియు నటుడు నోయేల్ సీన్, శ్రీకాంత్ అయ్యంగర్, అజయ్, తనస్వి చౌదరి తదితరులు ప్రధాన తారాగణంగా నటిస్తున్నారు. విలేజ్ పీరియాడిక్ డ్రామా బ్యాక్ డ్రాప్ లో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇటీవలే పొట్టేల్ చిత్ర ట్రైలర్ రిలీజ్ కాగా మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ సినిమా అక్టోబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో రిలీజ్ కాబోతోంది. దీంతో పొట్టేల్ సినిమా యూనిట్ ప్రమోషన్స్ షురూ చేసింది. అయితే ఈ ప్రమోషన్స్ లో భాగంగా నటి అనన్య, హీరో యువచంద్ర మరియు నోయేల్ సీన్ తదితరులు విమానంలో కొంతమేర డిఫరెంట్ గా ప్రచారం చేశారు. ఈ క్రమంలో విమానంలోని ప్రయాణీకులకు పొట్టేల్ చిత్ర పాంప్లేట్లు పంచారు. అలాగే ప్రతీ ఒక్కరూ పొట్టేల్ చిత్రాన్ని థియేటర్ కి వెళ్ళి చూడాలని ప్రయాణికులను కోరారు. ఈ ప్రమోషన్స్ వీడియో మరియు ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో బాగానే వైరల్ అవుతున్నాయి. దీంతో పలువురు అభిమానులు పొట్టేల్ చిత్రం పెద్ద హిట్ అవ్వాలని విషెస్ తెలియజేస్తున్నారు.